HICON SERIES

CLASS 5 TERM-1

# తెలుగు భారతి

LESSON 1

# దేశభక్తి






CLICK HERE TO ACTIVATE

LESSON

# 1. దేశభక్తి

– గురజాడ అప్పారావు



దేశమును ప్రేమించుమన్నా
మంచి యన్నది పెంచుమన్నా
వట్టి మాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్.

సొంత లాభం కొంత మానుకు
పొరుగువాడికి తోడుపడవోయ్
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్.

పాడిపంటలు పొంగి పొర్లే
దారిలో నువు పాటుపడవోయ్
తిండి కలిగితె కండ కలదోయ్
కండ కలవాడేను మనిషోయ్.

చెట్టపట్టాల్ పట్టుకొని
దేశస్థులంతా నడువవలెనోయ్
అన్నదమ్ములవలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయ్.

## అభ్యాసం

I. అర్థాలు :

| | | |
|---|---|---|
| వట్టిమాటలు | = | ఉత్తుత్తిమాటలు |
| తలపెట్టు | = | ప్రారంభించు |
| పొంగి పొర్లుట | = | ఎక్కువగా ఉండుట |
| పాటుపడు | = | కష్టపడు |
| తోడుపడు | = | సహాయపడు |
| పొరుగువారు | = | మనచుట్టూ ఉన్నవారు |
| చెట్టపట్టాల్ పట్టుకొని | = | ఒకరి చేతులు ఒకరుపట్టుకొని |
| దేశస్థులు | = | దేశంలో ఉండే ప్రజలు |

## II. భావములు :

1. మనము మనదేశాన్ని ప్రేమించాలి. మంచితనాన్ని పెంపొందించాలి. ఉత్తుత్తి మాటలు చెప్పకూడదు. ఇతరులకు మంచి మేలు చేయాలి.
2. పాడిపంటలు సమృద్ధిగా లభించేటట్లు కష్టపడాలి. మనకు చాలినంత తిండి ఉంటేనే బలము వస్తుంది. బలమున్న వాడే మనిషిగా గుర్తించబడతాడు.
3. మనము మన స్వప్రయోజనాన్ని కొంతవరకు తగ్గించుకోవాలి. మన చుట్టూ ఉన్నవారికి సహాయపడాలి. దేశమంటే కేవలము మట్టి మాత్రమేకాదు. అందులో మనుషులు ఉంటేనే దేశము అవుతుంది.
4. దేశంలోని ప్రజలందరూ ఒకరిచెయ్యి మరొకరు పట్టుకొని నడవాలి. అన్ని మతాలు, జాతుల ప్రజలంతా అన్నదమ్ముల వలె కలసిమెలసి ఉండాలి.

## III. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు వ్రాయండి.

1. మనం దేనిని ప్రేమించాలి ?
2. ఎలాంటి మాటలు చెప్పకూడదు ?
3. మనం ఎలా కష్టపడాలి ?
4. ఏవి పట్టుకొని ప్రజలంతా నడవాలి ?

## IV. క్రింది ఖాళీలను పూరించండి.

1. .................................................. మేల్ తలపెట్టవోయ్
2. .................................................. కలవాడేను మనిషోయ్.
3. దేశమంటే .................................................. కాదోయ్.
4. చెట్టపట్టాల్ పట్టుకొని .................................................. నడువవలెనోయ్

## V. బహువచనాలు వ్రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. దేశము | – | .................................... | 2. మనిషి | – | .................................... |
| 3. లాభం | – | .................................... | 4. దారి | – | .................................... |

## VI. వ్యతిరేకపదాలు వ్రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. ప్రేమించు | × | .................................... | 2. మేలు | × | .................................... |
| 3. లాభం | × | .................................... | 4. సొంత | × | .................................... |

VII. సరైన సమాధానం గల అక్షరాన్ని బ్రాకెట్టులో వ్రాయండి.

1. దేనిని పెంచాలి? ( )

(క) లాభం (గ) మాటలు (చ) మంచి

2. ఇది కలవాడే మనిషి. ( )

(క) కండ (గ) గుండె (చ) మట్టి

3. వీరికి సహాయపడాలి. ( )

(క) శత్రువులకు (గ) పొరుగువారికి (చ) అన్నదమ్ములకు

4. జాతులు, మతాలు ఇలా మెలగాలి. ( )

(క) అన్నదమ్ముల్లాగా (గ) భార్యాభర్తల్లాగా (చ) అక్కచెల్లెళ్ళలాగా

VIII. క్రింది పదాలతో సొంతవాక్యాలు వ్రాయండి.

1. ప్రేమించు : ..........

..........

2. పాడిపంటలు : ..........

..........

3. లాభం : ..........

..........

4. పొంగిపొరలు : ..........

..........

5. అన్నదమ్ములు : ..........

..........

IX. క్రింది పదాలకు పర్యాయపదాలు వ్రాయండి.

1. తిండి = .......... ..........

2. అన్న = .......... ..........

3. మట్టి = .......... ..........

4. దారి = .......... ..........

5. మాట = .......... ..........